


నెలనెలా అభిమానుల, శ్రేయోభిలాషుల ప్రతిస్పందన..

ఏప్రిల్ నెల లోని ‘మనవాళ్ళు‘ శీర్షికలో డాక్టర్ చలసాని సుబ్బారావుగారి గురించి చదివి చాలా ఆనందించాము. ఆయన ఆశీస్సులతో 1968 ప్రాంతాల్లో జమీగొల్వేపల్లిలో ప్రారంభించబడిన మొదటి రెసిడెన్షియల్ స్కూలు ‘విశ్వకవి విద్యానికేతన్‘ లో మొదటి బాచ్ ఉపాధ్యాయుల్లో నేనూ ఒకడ్ని. ఆ రోజుల్లో అప్పుడప్పుడు డాక్టర్ చలసాని గారు వచ్చినప్పుడు ఆయనతో సంభాషించే అవకాశం లభించేది..ఆయన గురించిన ఇన్ని విశేషలు దాదాపు నలభయ్యేళ్ళ తర్వాత తెలుసుకోవడం..చాలా ఆనందంగా వుంది

పాతూరి వెంకట సుబ్బారావు (టీచర్, పటమట హైస్కూలు) , విజయవాడ

శ్రీ చలసాని గారి గురించిన కథనం ఎన్నో పాతజ్ఞాపకాల్ని తవ్వి తీసింది. ఆయన తెల్ల పంచె, తెల్ల లాల్చీ వేసుకుని హిందీ క్లాసుకి వస్తుంటే మేము ప్రతిసారీ గౌరవంతో లేచి నిలబడే వాళ్ళం. మచిలీపట్నం హిందూకాలేజీలో ఆ రోజుల్లో క్రమం తప్పకుండా , సంప్రదాయ బద్ధమైన పంచె లాల్చీ ధరించి కాలేజీకి వచ్చే వారు ఇద్దరే ఇద్దరు. ఒకరు డాక్టర్ చలసాని గారైతే, మరొకరు తెలుగు డిపార్ట్మెంట్ హెడ్ శ్రీ వెంకట్రామయ్య గారు. సుబ్బారావుగారు చెప్పిన హిందీ పాఠాలు ఇంకా మాకు గుర్తున్నాయి.. ఈ వయసులో కూడా వారు చురుగ్గా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనడం..ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తోంది..

విష్ణుభొట్ల రామ్మోహన్, నెబ్రాస్కా ( సుబ్బారావు గారి పూర్వ విద్యార్థి)

మా వూళ్ళోనే ఉంటున్నా శ్రీ సుబ్బారావు గారి గురించి మాకు కూడా తెలియని ఎన్నో విషయాలని వివరంగా అందించిన సిలికానాంధ్ర 'సుజనరంజని' కృషి శతధా అభినందనీయం..డాక్టర్ చలసాని గారు మా వూళ్ళో ఏ సభకి హాజరైనా, సభకి ఒక ప్రత్యేక ఆకర్షణ వస్తుంది. శ్రీ సుబ్బారావు గారిని ప్రపంచానికి పరిచయం చేసిన సిలికానాంధ్ర ని మరో సారి అభినందిస్తూ..

కొట్టి రామారావు ( మచిలీపట్నం)

\` \` \` \`

ఈ నెల ప్రచురించిన అయ్యగారి శాంతివర్ధన్, లలితల 'చూపులు కలిసిన శుభవేళ..' చాలా ఆసక్తికరంగా ఉంది. వాళ్ళిద్దర్నీ తరచూ సిలికానాంధ్ర కార్యక్రమాల్లో చూస్తుంటాము.. వీడియో క్లిప్పింగ్ కూడా జతచేయడం..సుజనరంజని ని నిత్యనూతనంగా ఉంచడానికి మీరుచేస్తున్న కృషికి నిలువుటద్దం.. మా అభినందనలు అందుకోండి.

మల్లవరపు శంకర్, పద్మ, రాగిణి (మిల్పిటాస్, కాలిఫోర్నియా)

(ఏప్రిల్ నెల చూపులు కలిసిన శుభవేళ - ఈ శీర్షిక మొదలయ్యాక ఒక్క నెలలో అత్యధిక మంది చదివిన శీర్షికగా రికార్డు సృష్టించింది. - సంపాదకుడు)

\` \` \` \`

–

రమానాథ్ గారు నారిగాడి సోదిలో హాస్యంతో బాటుగా సందేశాన్ని కలిపిన తీరు అద్భుతంగా ఉంది. హాస్యం ద్వారా కూడా సీరియస్ అంశాల్ని జనరంజకంగా అందించవచ్చునని నిరూపిస్తున్నారు. కడుపుబ్బ నవ్వించే హాస్యం, వదలకుండా చివరంటా చదివించే శైలి, మధ్యలో మెరుపుల్లాంటి చెణుకులూ.. ఈ నారిగాడి సోది, తెలుగు సాహితీ రంగంలో తప్పని సరిగా సరికొత్త ప్రయోగంగా నిలిచిపోతుంది..

కట్టమంచి ఆశాలత (విశాఖపట్నం)

\` \` \` \`

ఏప్రిల్ నెల లోని కథ `క్షతగాత్రుడు` చాలా అలోచింపచేసింది. అందరూ యుద్ధం అంటే దేశాలమధ్య జరిగిన వ్యవహారాల గురించే మాట్లాడుతారు గానీ, ఆ భయంకరమైన అనుభవాలు వ్యక్తులపై కలిగించే మానసిక ప్రభావం గురించి మాట్లాడరు..నిమిత గారు తీసుకున్న పాయింట్ చాల వైవిధ్యం ఉన్న పాయింట్..ముగింపు గుండెల్ని పిండేసేట్లుంది..

ఎస్.బాబూరావు (లాంగ్ ఐలాండ్)

\` \` \` \`

హనిమిరెడ్డి గారి `వెల్వడం` కబుర్లు బావున్నాయి. ముఖ్యంగా ఆయన ఆడియోలో `చదువు` కున్న విలువని చెప్పిన తీరుబావుంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అన్న సూత్రానికి నిదర్శనంగా వున్నారాయన.. ఎప్పుడైనా ఒక సారి వారిని కలిసి మాట్లాడని వుంది..

నారాయణ దాసు హరి ( శాక్రిమెంటో)

\` \` \` \`